**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ప్రవీణ్ కుమార్**

**క్రిమినల్ అప్పీల్ నెంబరు.442/2016**

**తీర్పు:**

సెక్షన్ 366, అందులోని భాగమైన సెక్షన్ 34 ఐ.పి.సి. కింద శిక్షించదగిన నేరాల నుంచి నిందితుల్ని విముక్తి చేస్తూ రామచంద్ర పురంలోని అసిస్టెంటు సెషన్స్ జడ్జి యస్.సి.నెం.366/2004లో 18-05-2006న వెలువరించిన ఉత్తర్వులను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 378 (3) మరియు (1) సి.ఆర్.పి.సి. కింద ఈ క్రిమినల్ అప్పీలు దాఖలు చేసింది.

సౌలభ్యం కోసం, పార్టీలు ఇందులో ఇక మీదట యస్.సి.లో పేర్కొన్న విధంగా సూచింపబడతారు.

వాదాంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

17-10-2003 తేదిన సాయంత్రం సుమారు 7 గంటల ప్రాంతంలో బాధిత బాలిక ట్యూషన్ కు వెళ్తుండగా, తెల్లని అంబాసిడర్ కారు ఒకటి అక్కడి కొచ్చింది; ఆమె బంధువు-రెండో నిందితుడు ఆమెను ట్యూషనులో దింపుతానంటూ ఆమెను బలవంతాన కారు ఎక్కేలా చేశాడు. కార్లో మూడో నిందితుడు, నాలుగో నిందితుడు కూడా ఉన్నారు. రెండవ నిందితుడు ఆమెకు చిప్స్ ఇచ్చి తినమన్నాడు.కొంత సమయం, తరువాత ఆమె అపస్మారక స్థితిలో ఉంది. ఆమె స్పృహలోకి వచ్చేసరికి తను రైల్లో ప్రయాణిస్తునట్టుగా గమనించింది.ఒకటో నిందితుడు ఆమెను ప్రేమిస్తున్నాడని, ఆమె గనుక అతన్ని వివాహం చేసుకోవడానికి నిరాకరిస్తే వారు రైల్లోంచి కిందకి దూకి

చచ్చిపోతామని 2,3 మరియు 4వ నిందితుడు ఆమెకి చెప్పారు.18-10-2003న ఆమెను నాచారం వద్ద ఒకటో నిందితుడి ఇంటికి తీసుకు వెళ్లారు.మూడు నెలల పాటు వాళ్ళిద్దరూ కలసి వేరే ఇంట్లో ఉన్నారు.ఒకటో నిందితుడు రాత్రి బాగా పొద్దు పోయిన తర్వాత బాగా మద్యము సేవించి ఇంటికి వచ్చేవాడు.ఒక రోజు బాధితురాలైన బాలికకు అనారోగ్యము చేయడంతో నిందితుడు నెం.1 ఆ విషయాన్ని బాధితురాలైన బాలిక తల్లిదండ్రులకి కుమారి అనే పేరు గల మహిళతో తెలియపరచి అతను ఆ ప్రాంతం వదిలి పోయాడు.ఈ ఆరోపణల ఆధారంగా చార్జ్ షీట్ దాఖలు చేయబడింది. మరియు అది పి.ఆర్.సి.నెం.31/2004గా నమోదు చేయబడి కోర్టులో యస్.సి.నెం.366/2004గా నెంబరింగ్ చేయబడింది.

నిందితుల్ని హాజరు పరచినపుడు విషయాలను పరిశీలించి సంతృప్తి చెందిన మీదట, ఐ.పి.సి.లోని సెక్షన్ 366 అందులో భాగమైన సెక్షన్ 34 కింద అభియోగాలు నమోదు చేసిన తర్వాత నిందితులకు తెలుగులో వినిపించినపుడు వారు నేరం చేయలేదని ఘటనపై విచారణ జరిపించాలంటు కోరారు.

కేసుకు మద్దతుగా, ప్రాసిక్యూషన్ తరపున పి.డబ్ల్యుస్ 1 నుంచి 7 సాక్షుల్ని విచారించి వాంగ్మూలాలు నమోదు చేసి ఎగ్జిబిట్స్ పి.1 నుంచి పి.7 వరకు గుర్తించబడింది.ప్రాసిక్యూషన్ సాక్ష్యం ముగిసిన తర్వాత, నిందితులకు సెక్షన్ 313 సి.ఆర్.పి.సి. కింద రికార్డులో పేర్కొనబడిన నేరపూరిత విషయాలను విశదపరచగా నిందితులు వాటిని నిరాకరించారు. నిందితుల తరపున మౌఖిక సాక్ష్యం గాని లిఖిత పూర్వక సాక్ష్యం గాని ప్రవేశ పెట్టలేదు.

రికార్డులోని సాక్ష్యాలను విశ్లేషించిన తర్వాత, ఐ.పి.సి.లోని సెక్షన్ 366 ప్రకారం నేరపూరిత సంఘటిత అంశాలు నిరూపితం కాకపోవడంతో ట్రయల్ కోర్టు నిందితుల్ని విడుదల చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. దాన్ని సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అప్పీలు దాఖలు చేసింది.

పి.డబ్ల్యు.1 బాధితురాలి తల్లి. ఆమె సాక్ష్యం ఈ విధంగా ఉంది. పి.డబ్ల్యు.2 (బాధితురాలు) 17-10-2003 నాటి నుంచి బంగారు వస్తువులు ఇంకా డబ్బుతో సహ కనిపించలేదు.దాంతో, తను ఎగ్జిబిట్ పి.1 కి ఫిర్యాదు దాఖలు చేయగా అది "బాలిక కనబడుటలేదు." అన్న శీర్షికతో రిజిస్టరు చేయబడింది.

పి.డబ్ల్యు.2 బాధితురాలు ఆమె తన వాంగ్మూలంలో వివరిస్తూ.17-10-2003న తను డబ్బుతో తిరిగి వస్తుండగా 2వ నిందితుడు అంబాసిడర్ కార్లో వచ్చి తనను బలవంతంగా కార్లో కూర్చో బెట్టాడు.

కార్లో ఉన్న 3,4 నింతుల్ని గమనిస్తుండగా వాళ్లు తనని గట్టిగా బంధించి కొట్టారు. ఒకటో నిందితుడు తనని హైదరాబాద్ తీసుకెళ్లాడు. అక్కడ తనను ఒక గదిలో బంధించాడు. రోజు తాగివచ్చి తనను కొడుతుండేవాడు. తనను ఫోనులో కూడా మాట్లాడ నిచ్చేవాడు కాదు. ఆమె కుమారి ద్వారా తన తల్లిదండ్రులకు విషయాలను తెలియ జేసింది.

పిడబ్ల్యు 3 బాధితురాలి తండ్రి.అతను సాక్ష్యం చెబుతూ బాడితురాలి పుట్టిన తేది.26-03-2003గా తెలియజేశాడు.పి.డబ్ల్యు.4 వైద్యుడు. అతను బాధితురాలిని పరీక్షించి ఆమె వయస్సు 18 సంవత్సరాలుగా నిర్ధారించి సర్టిఫికెట్ ఇచ్చాడు.

పి.డబ్ల్యు.6 హెడ్ కానిస్టేబుల్ అతను పి.డబ్ల్యు.1 నుంచి ఫిర్యాదు స్వీకరించి ఎగ్జిబిట్ పి.5 ఎఫ్.ఐ.ఆర్. జారీ చేశాడు. పి.డబ్ల్యు.7 కేసును దర్యాప్తు చేసి చార్జ్ షీట్ దాఖలు చేసిన దర్యాప్తు అధికారి.

బాధితురాలు పి.డబ్ల్యు.2 ను బలవంతంగా అపహరించారని ప్రాసిక్యూషన్ వాదన.పి.డబ్ల్యు.2 తన క్రాస్ ఎగ్జిమినేషనులో తనకు ఒకటో నిందితుడి మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తోందని మరియు తను ఐదు నెలల పాటు ఇంటినే పరిమితం కాలేదని నివేదించింది. దర్యాప్తు అధికారిపి.డబ్ల్యు.7 కూడా పి.డబ్ల్యు.2ను మాట్లాడేందుకు అనుమతించలేదు తప్ప నిర్బంధించడమన్నది జరగలేదని వివరించాడు. తాము కలిపి సినిమాలు చూశామని, రెండు నెలల పాటు ఫ్యాక్టరీలో పని చేశామని, 5 నెలలపాటు కలిసి జీవించామని పి.డబ్ల్యు.2 అంగీకరించడం చూస్తుంటే ఆమె పైన ఎలాంటి ఒత్తిడి లేదని మరియు ఆమె ఎలాంటి నిర్బంధానికి గురికాలేదని స్పష్టంగా తెలుస్తోంది. పి.డబ్ల్యు.2 వాంగ్మూలం పరిశీలించినట్లాయితే తను ఒకటో నిందితుడితో 5 నెలలపాటు స్వచ్ఛందంగా ఇష్టపూర్వకం గానే కలిసి ఉందని విశదమవుతోంది.

నిర్దోషికి వ్యతిరేకంగా అప్పీలు చేయదగిన కేసుల్లో అప్పీలు పరిధి కాలవ్యవధితో పరిమితమై ఉంటుంది. సాక్ష్యాన్ని మదింపు చేయడంలో దిగువ కోర్టు విధానం ప్రతికూలంగాను, శాసన విరుద్ధమైనదిగాను, నిష్ఫలమైనది గాను వ్యక్తమైతే తప్ప విడుదల ఉత్తర్వులలో జోక్యం చేసుకోవడం ఆమోదించదగ్గది కాదు.

మృణాల్ *దాస్ వర్సెస్ స్టేట్ ఒఫ్ త్రిపుర(1) కేసులో సర్వోన్నత న్యాయస్థానం* ఈ

క్రింది విధంగా వివరించింది:

" నిర్దోషిగా ప్రకటించిన అప్పీలులో తీర్పు మరియు ఉత్తర్వులలో వక్ర బుద్ధి లేనట్లయతే ఈ కోర్టు తన అసాధారణ అధికారపరిధిని వినియోగించిజోక్యం చేసుకోవడమన్నది సమర్ధనీయం కాదన్న విషయం సుస్పష్టం.అయినా, అప్పీలు కోర్టు గనక అప్పీలుని వినే పక్షంలో, అది అంతిమ కోర్టు కావడం మూలాన, సాక్ష్యాన్ని పునర్ విలువ కట్టి గ్రహింపు చేయడానికి, పున;పరిశీలన చేయడానికి మరియు సమీక్షించి సొంత నిర్ణయం తీసుకోవడానికి సంపూర్ణ సమర్ధత కలిగి ఉంటుంది.అనగా, సదరు అధికార వినియోగానికి శాసనం ఎలాంటి పరిమితి గాని, ఆంక్ష గాని లేక నిబంధన గాని నిర్ధేశించలేదు మరియు అప్పీలు కోర్టు, విడుదల నిందితుడి పక్షంలో భావన సాక్ష్యాధారమైనదన్న ఏర్పాటు ఇమిడి ఉందన్న విషయం దృష్టిలో ఉంచుకుని ఒక నిశ్చితాభిప్రాయానికి రావడానికి స్వేచ్ఛను కలిగి ఉంది. నిర్ధోషిత్వ భావన వ్యక్తికి లభ్యమయ్యేదే మరియు నేర విచారణ సంబంధిత న్యాయశాస్త్రంలో సమర్ధత న్యాయస్థానం అపరాధి అని నిరూపించేంత వరకు ప్రతి వ్యక్తి నిర్ధోషిగానే భావించబడతాడు. ఒకవేళ రికార్డులోని సాక్ష్యాధారాల ఆధారంగా రెండు సముచిత అభిప్రాయాలు సంభవించే పక్షంలో, అప్పీలు కోర్టు విడుదల నిర్ణయాలను భంగపరచరాదు.విడుదల ఉత్తర్వులను ఆధార భూతమైన సాక్ష్యాన్ని సమీక్షించి తన సొంత అభిప్రాయానికి రావడానికి అప్పీలు కోర్టుకి ఎటువంటి గడువు లేదు.వాస్తవాలు మరియు శాసనం విషయంలో ట్రయల్ కోర్టు నిర్ణయాన్ని కూడా అప్పీలు కోర్టు సమీక్షించవచ్చు.విడుదలకు వ్యతిరేకంగా ప్రభుత్వం దాఖలు చేసే అప్పీలు విచారణలో పూర్తి సాక్ష్యాన్ని క్రమబద్ధం చేసే బాధ్యత అప్పీలు కోర్టుదే, మరియు నిరుత్తరమైన, ఇంకా సముచితమైన కారణాలతోనే విడుదల ఉత్తర్వులను రద్దు చేయాల్సింది ఉంటుంది.విడుదల ఉత్తర్వులలో జోక్యం చేసుకోవాలంటే "బలవంతపు మరియు ధృడమైన కారణాలు" ఉంటేనే

జోక్యం చేసుకోనే వీలు ఉంటుంది.ఆర్డర్ "స్పష్టంగా అసమంజసమైనది" అయితే, ఇది జోక్యానికి బలవంతపు కారణం.ట్రయల్ కోర్టు సాక్ష్యాన్ని ఉపేక్షించినా లేక ముఖ్య సాక్ష్యాన్ని తప్పు అర్ధం చేసుకున్నా లేక ముఖ్యమైన పత్రాలను ఉపేక్షించినా, మరణ వాంగ్మూలము/ (తుపాకీ)గుండ్ల నిపుణుల నివేదిక వంటివి, ట్రయల్ కోర్టు తీర్పుని, ఉన్న అంశాల ఆధారంగా, రద్దు పరచడానికిఅప్పీలు కోర్టు సమర్ధత కలిగి ఉంటుంది."

***మాలోతు సోమరాజు వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఈ విధంగా వివరించింది. విడుదల అనుచితమని, మరో అభిప్రాయానికి కూడా రావోచ్చన్న రెండు అభిప్రాయాలు ఉండడానికి లేదు మరియు విడుదల ఉత్తర్వులు, ఆ కారణంగా తారు మారు అవ్వడానికి లేదు.***

విడుదల ఉత్తర్వులతో వ్యవహరించేటప్పుడు అప్పీలు కోర్టు మరింత మరియు తీవ్రమైన బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంటుంది మరియు విడదల సక్రమమైనది కాదని మరియు సమర్ధించదగినది కాదని అనిపిస్తే తప్ప మరియు అప్పీలు కోర్టు శిక్ష తప్పనిసరి అని భావిస్తే తప్ప విడుదల ఉత్తర్వులను తారుమారు చేయకూడదు .ట్రయల్ కోర్టు విడుదలను తారుమారు చేసే పక్షంలో అలాంటి జాగ్రత్తలు తీసుకుందో లేదోనని అప్పీలు కోర్టు పరిశీలించాలి .

ఆ ప్రకారంగా రామచంద్రాపురం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి 18-05-2006లో యస్.సి.నెం.366/2004లో వెలువరించిన తీర్పును దృవీకరిస్తూ ఈ అప్పీలు కొట్టివేయడమైనది.

దాని కొనసాగింపుగా, ఇతర పిటిషన్లు, ఏవైనా, పెండింగ్ లో ఉంటే అవి ముగించబడినవి.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

సి. ప్రవీణ్ కుమార్, న్యాయమూర్తి

తేదీ.04.04.2016

---

[1] (2011)9 ఎస్సిసి 479

[2] (2011)8 ఎస్సిసి 635